



శనివారం 11 అక్టోబర్ 2025 పేజీలు : 10

## టెండర్ దక్కించుకున్న వ్యక్తిని బెదిరిస్తున్న చికెన్ సెంటర్ నిర్వాహకులు???



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మించుకునేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. శుక్రవారం ఇటిక్యాల మండలం జింకలపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధించాలి

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు వారిలో నైపుణ్యాలు పెంపొందేల ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు .ఇటిక్యాల మండలం ఎర్రవల్లిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో పాఠాలు చదివించి ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు పాఠాలు అర్థం చేసుకొని ప్రతిభ చాటేలా కృషి చేయాలని సూచించారు. దసరా సెలవులు ముగిసినప్పటికీ విద్యార్థులు పూర్తిస్థాయిలో విద్యాలయానికి రాకపోవడమేమిటిని హాజరు



## వర్షాల కారణంగా ఆస్తి ప్రాణం నష్టం జరగకుండా అప్రమత్తంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



వర్షాల కారణంగా ఆస్తి, ప్రాణం నష్టం జరగకుండా అప్రమత్తంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో లను, తహసిల్దార్లు, మెడికల్ ఆఫీసర్ లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోనీ మిని సమావేశ మందిరం నుండి ఎబేక్స్ ద్వారా తహసీల్దారులు, ఎంపీడీవోలతో ఏర్పాటుచేసిన వెబ్ఎక్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకస్మాత్తుగా వర్షాలు కురుస్తున్నాయి



# విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధించాలి





:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల అక్టోబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు వారిలో నైపుణ్యాలు పెంపొందేల ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు .ఇటిక్యాల మండలం ఎర్రవల్లిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో పాఠాలు చదివించి ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు పాఠాలు అర్థం చేసుకొని ప్రతిభ చాటేలా కృషి చేయాలని సూచించారు.దసరా సెలవులు ముగిసినప్పటికీ విద్యార్థులు పూర్తిస్థాయిలో విద్యాలయానికి రాకపోవడమేమిటిని హాజరు శాతం పెరగాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కంప్యూటర్లు మంజూరైనప్పటికీ తరగతులు నిర్వహించకపోవడం ఏమిటి అని కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వర్ణలతను అడిగారు. జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవీలలో విద్యార్థినిలకు కంప్యూటర్ తరగతులు నిర్వహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సెక్టోరియల్ అధికారి హంపయ్యను ఆదేశించారు. జిల్లాలోని అన్ని విద్యాలయాల్లో విద్యార్థులకు చక్కగా బోధన అందజేస్తే మంచి ఫలితాలు వస్తాయని డీఈవో విజయలక్ష్మికి సూచించారు.అనంతరం స్టోర్ రూమ్ లో సరుకులను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. కేజీబీవీ పరిసరాల్లో పలు సమస్యలను అక్కడి ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.విద్యాలయం చుట్టూ పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ పటాలములో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పలువురు విద్యార్థులతో పాఠాలు చదివించి, పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

# అడ్వాన్స్ టెక్నాలజీతో.. ఉపాధి అవకాశాలు

ఎనాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ఏ టి సి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**నాగర్ కర్నూల్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అడ్వాన్స్ టెక్నాలజీ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉంటాయని కలెక్టర్ బాదావత్ సంతోష అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూర్ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లతో విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు,ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించి, అనంతరం విద్యార్థులతో మాట్లాడి శిక్షణ విధానం, సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు , ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని ఆధునిక పరికరాలు, శిక్షణ ల్యాబొరేటరీలు, వర్క్‌షాప్ విభాగాలు, తరగతి గదులను పరిశీలించి వసతులపై ప్రిన్సిపల్ తో కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి, వారు పొందుతున్న శిక్షణ విధానం, ల్యాబ్ సదుపాయాలు, తరగతుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మరింత కృషి చేసి నైపుణ్యాలను పెంపొందించుకుని మంచి అవకాశాలు సాధించాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపల్ కలెక్టరుకు కేంద్రంలోని కోర్సుల వివరాలను తెలియజేశారు. మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్డ్ సీఎన్సీ మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ వంటి ఆధునిక కోర్సులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని వివరించారు. తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,ఏటీసీ వంటి ఆధునిక శిక్షణా కేంద్రాలు యువతలో నైపుణ్యాలు పెంపొందించడానికి, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి అని అన్నారు. తరగతి గదుల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, స్మార్ట్ బోర్డులు,



డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్స్ ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం శిక్షణ అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే స్థాయికి ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. ఏటీసీ కేంద్రాలు ఈ దిశలో కీలక పాత్ర పోషిస్తున్నాయి అన్నారు. ప్రభుత్వం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ఏటీసీ కేంద్రాల్లో శిక్షణ అందిస్తోందని తెలిపారు. దీని ఫలితంగా శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ గ్యారంటీ కల్పించబడుతోందని చెప్పారు. అంతేకాకుండా, ఈ శిక్షణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోనే కాకుండా ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలలో ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగాలు పొందే అవకాశాలను కూడా పెంచుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే, స్వయం ఉపాధికి ఈ కోర్సులు దోహదపడతాయని చెప్పారు. యువతీ యువకులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జీవితాలను ఉన్నతస్థాయికి చేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ లక్ష్మణ స్వామి, అమ్రాబాద్ తాహసిల్దార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## బీసీ లను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య.



**వెల్దండ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 10:** బీసీ రిజర్వేషన్ ల పేరుతో బీసీ లను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని రాచూర్ మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక సమా వేశం లో ఆయన మాట్లాడుతూ, అమలు కానీ హామీలతో ప్రజలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మభ్యపెడుతున్నారని విమర్శించారు. స్థానిక ఎన్నికలు జరగకపోవడంతో గ్రా మాలలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఏ ఎన్నికలు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధి స్తుందని అన్నారు

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.



**కొల్లాపూర్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. బీసీలకు న్యాయం జరిగేంత వరకు భారతీయ జనతా పార్టీ బీసీల తరఫున పోరాటం చేయడానికి సిద్ధమని జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ సమక్షంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు ఆరు అబద్దాలతో 60 మోసాలు చేసి తెలంగాణ యావత్ ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని మాట్లాడారు. 70 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తూనే వస్తుంది అందులో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి మోసం చేశారు అని మాట్లాడారు. ముఖ్యమంత్రి నాటకాలకు భూతకాలకు మరోసారి బీసీలను మోసం చేశారంటూ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బీసీలపైన మీకు నిజమైన ప్రేమ అభిమానాలు ఉంటే బీసీల సంక్షేమానికి పెద్దపీట వేయాలని ఆలోచన భావాలు కలుగుతే బీసీ నాయకుని ముఖ్యమంత్రిని చేయండి. మీరు పాత పద్ధతిలో ఎలక్షన్లు పెట్టండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వండి అప్పుడు ప్రజల దగ్గరికి వచ్చి ఓట్లు అడగండి అంతేకానీ మాయ మాటలు చెప్పి గారడితో ప్రజలను మభ్యపెట్టే ఆలోచనలు చేస్తే భారతీయ జనతా పార్టీ సహించబోదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 98 జీవో ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారు మాదాసి కురువలను మోసం చేశారు వాల్మీకి బోయను మోసం చేశారు అందరినీ మోసం చేసిన పార్టీ ఏదన్న ఉంది అని అంటే అది కాంగ్రెస్ పార్టీకి దక్కిందని మాట్లాడారు, తెలంగాణలో ఎలక్షన్లను ఎప్పుడు పెట్టిన భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉన్నది. అందులో భాగంగా కొల్లాపూర్ నడిబొడ్డున బీసీ రిజర్వేషన్ల పైన చర్చలకు భారతీయ జనతా పార్టీ, మీరు సిద్ధమా అని రాష్ట్ర ప్రభుత్వానికి సవాలు విసిరారు. కార్యక్రమంలో. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర. జిల్లా. నాయకులు. జిల్లాల శివుడు. సందు రమేష్. కేతూరి నారాయణ. శేఖర్ గౌడ్. పరుశరాములు. కాట శ్రీను. ధనుంజయ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి





:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల అక్టోబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మించుకునేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. శుక్రవారం ఇటిక్యాల మండలం జింకలపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం 26 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనప్పటికీ 8 మంది లబ్ధిదారులు మాత్రమే నిర్మాణాలు చేపట్టారని, మిగతా వాళ్లు కూడా నిర్మించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఇసుక కొరత కారణంగా నిర్మాణం ఆలస్యం అవుతుందని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇసుక కొరత లేకుండా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జిల్లాలో సకాలంలో పూర్తయి రాష్ట్రంలోనే ముందంజలో ఉండేలా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఇటిక్యాల ఎంపీడీవో సయ్యద్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి శారద, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వైకల్యం గల పిల్లలపై వివక్ష చూపరాదు

న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీరామ్ ఆర్య

**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు సెక్రటరీ ఆదేశాల మేరకు శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని భవిత విలీన విద్య వనరుల కేంద్రంలో వరల్డ్ మెంటల్ హెల్త్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రసంగిస్తూ సమాజంలో మానసిక వైకల్యం గల పిల్లల పట్ల వివక్ష చూపరాదని వారికి ప్రత్యేక వసతులు కల్పించి వారిని అందరితో సమానంగా చూడాలిని, నేటితరం యువత ఎంతోమంది మానసిక సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు మానసిక అనారోగ్యం అనేది నేటి ప్రపంచంలో అతిపెద్ద సమస్యల్లో ఒకటిగా తయారైందని, మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కల్పించేందుకు, మానసిక ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడం కోసం ఈ రోజును జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడుతూ వారి యొక్క



సమస్యలను, కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకుని, ఎవ్వరు అధైర్య పడవద్దన్నారు. మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఒంటరిగా ఉన్నామనే భావనతో ఉంటారని వారిలో ఆ భావనను తొలగించడానికి సమాజంలో మనవంతు సహాయంచేయాలన్నారు. మానసిక వైకల్యంగలవ్యక్తులతో సహృద్భావంతో మెలగాల న్నారు. అనంతరం చిన్నారులకు, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీచేసారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకుడు ప్రకాష్, చిన్నారులు పాల్గొన్నారు.

# దళిత నేత రాధకృష్ణ ను పరామర్శించిన జెట్టి ధర్మరాజుజి

**నాగర్ కర్నూల్ (టౌన్) అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ సీనియర్ దళిత నాయకుడు ఎద్దుల రాధాకృష్ణ ను మాల మహానాడు దళిత నేత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జెట్టి ధర్మరాజు పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ప్రస్తుతం నాగర్ కర్నూల్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీ జాతీయ అధ్యక్షులు జెట్టి ధర్మరాజు ఇంటికిలో విశ్రాంతి తీసుకుంటున్న ఎద్దుల రాధాకృష్ణను జెట్టి ధర్మరాజు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ధైర్యాన్ని కల్పించారు. ఈ ప్రాంతంలో ఎవరికి ఇబ్బంది నేనున్నానంటూ ముందు నిలబడే ఈ ప్రాంత ముద్దుబిడ్డ సబ్బండ వర్గాల ఆశాజ్యోతి జట్టి ధర్మరాజు సేవలు మరువలేనివని, నిరుపేద కుటుంబానికి అండగా ఉండాలని నాయకులు ధర్మరాజును కోరారు. ఈ



కార్యక్రమంలో మాలమానాడు నాయకులు నాయిని వెంకటయ్య, చింతసత్తి, సామ మహేష్, ఆంజనేయులు, మైబు, కురుమయ్య, ఆంజనేయులు, కాంగ్రెస్ఎద్దుల శ్రీకాంత్ సందీప్ ఉన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

– వైఆర్జి కేర్ సంస్థ డిఆర్పి శ్రీకాంత్ రెడ్డి



**దామరగిద్ద అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో శుక్రవారం వైఆర్జి కేర్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఐవి ఎయిడ్స్ పై 10వ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఆర్జి కేర్ సంస్థ డిఆర్పి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హెచ్ఐవి ఎయిడ్స్ టీబీ పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. హెచ్ఐవి స్థితిని కచ్చితంగా తెలుసుకోవాలని తెలిపారు. హెచ్ఐవి ఎలా వస్తుంది రాకుండా ఉండడానికి మనం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఒకవేళ హెచ్ఐవి సోకితే ఎం చెయ్యాలి సోకిన వారి పట్ల మనం ఎలా ఉండాలి అనే అంశాలపై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ సంస్థ ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న గ్రామీణ పట్టణ ప్రాంతాలలో హెచ్ఐవి సోకే ప్రమాదం ఉన్న వారికి తగు నివారణ చర్యలను కల్పించడం జరుగుతుందని అన్నారు. హెచ్ఐవి సోకిన వారికి ఆర్ట్ ద్వారా మందులు అందించడం వారికి క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ చట్టము– 2017 గురించి మరియు హెచ్ఐవి ఎయిడ్స్ కి సంబంధించిన నెంబర్ 1097 గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో జోనల్ సూపర్ వైసార్ కృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య నారాయణ పాఠశాల సిబ్బంది సిఎల్ డబ్ల్యూఎస్ అశోక్ బాల్ రాజ్ నర్సింహ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వైన్ షాపుల దరఖాస్తులు

–జిల్లా ప్రొహిబిషన్ అధికారి



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలో (67) వైన్ షాపులకు 2025 2027 పాలసీ సంవత్సరానికి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది, అక్టోబర్ 10 నాటికి మొత్తం 16 కొత్త దరఖాస్తులు అందాయిని ఇప్పటి వరకు మొత్తం 67 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, స్టేషన్ వారీగా దరఖాస్తులు ఈ విధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. నాగర్కర్నూల్ ఎక్సైజ్ లిమిట్స్ 34, తెల్కపల్లి 6,కొల్లాపూర్ 3, కల్వకుర్తి 23, అచ్చంపేట 1. దరఖాస్తుదారుల విజ్ఞప్తి మేరకు నేడు రెండవ శనివారం 11వ,తేది న కూడా దరఖాస్తులు స్వీకరించబడతాయని, దరఖాస్తుల చివరి తేదీ ఈ నెల 18 సా: 5 గం: ల వరకు ఉంటుందని,దరఖాస్తులు రూం నెంబర్ 12, మొదటి అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టరేట్ కొల్లాపూర్ రోడ్ నాగర్ కర్నూల్ లో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**చెంచు, గిరిజనప్రాంతాల గర్భిణీ స్త్రీల సేవలపై ఆరా**

**మందుల స్టాక్, సిబ్బంది హాజరు, శుభ్రతపై కలెక్టర్ దృష్టి**

**అచ్చంపేటప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్**





**నాగర్ కర్నూల్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి పనితీరు, సిబ్బంది హాజరు, వైద్య సేవల నాణ్యత, మందుల సరఫరా వంటి అంశాలపై కలెక్టర్ సమగ్రంగాఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు వసతులపై కలెక్టర్ వైద్యులతో క్షుణ్ణంగా ఆరా తీశారు. కలెక్టర్ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రోగులతో మాట్లాడారు. వైద్యసేవలు అందుతున్న తీరుపై, చికిత్స విధానం, ఔషధాల అందజేత, ల్యాబ్ టెస్టుల నిర్వహణ, వైద్యుల ప్రవర్తన వంటి అంశాలపై రోగుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించేందుకు వైద్యులకు సూచనలు జారీ చేశారు. అత్యంత నమ్మకమైన వైద్య సేవల కేంద్రాలుగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్యం పొందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న చికిత్స, శుభ్రతా పరిస్థితులు, అత్యవసర విభాగం లో ఉన్న సిబ్బంది అందుబాటు, పరికరాల వినియోగం, మందుల నిల్వలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన స్వయంగా అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, విధులకు గైర్హాజరైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలు ప్రజల అంచనాలకు అనుగుణంగా ఉండాలి. రోగులు ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి సకాలంలో సేవలు అందించేలా చూడాలి. చిన్న చిన్న లోపాలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు అన్నారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని పరిసర ప్రాంతాలకు చెందిన మండలాల నుండి చెంచు, గిరిజన పెంటల నుండి ఆసుపత్రి ప్రసవాలపై వచ్చే గర్భిణీ మహిళలు, శిశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటిస్తున్న విధానాలపై కలెక్టర్ వైద్యులతో ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, శిశు సంరక్షణలో పాటించాల్సిన ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి పరిసరాలలో శుభ్రతను పరిశీలించిన కలెక్టర్, వ్యర్థాలను సక్రమంగా పారవేయడం, తాగునీటి సౌకర్యాలు, శానిటేషన్ వంటి అంశాలను కూడా ఆరా తీశారు. రోగులందరికీ శుభ్రమైన వాతావరణంలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కలెక్టర్ పలు విభాగాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. చివరగా ఆసుపత్రి నిర్వహణపై సూచనలు చేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట తహసిల్దార్, వైద్యులు ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు,

## వర్షాల కారణంగా ఆస్తి ప్రాణం నష్టం జరగకుండా అప్రమత్తంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

:జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వర్షాల కారణంగా ఆస్తి, ప్రాణం నష్టం జరగకుండా అప్రమత్తంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను, తహసిల్దార్లు, మెడికల్ ఆఫీసర్ లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోనీ మిని సమావేశ మందిరం నుండి ఎబేక్స్ ద్వారా తహసీల్దారులు, ఎంపీడీవోలతో ఏర్పాటుచేసిన వెబ్ఎక్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకస్మాత్తుగా వర్షాలు కురుస్తున్నాయని, కాజ్వేలు, చెరువులు, కుంటలు, రోడ్లపై, లోతట్టు ప్రాంతాల్లో నీరు ప్రవహిస్తున్న చోట అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకోవాలని, అక్కడ వాచర్లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించుకుంటూ ప్రజలను అప్రమత్తం చేసే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. నీళ్లు ప్రవహిస్తున్న చోట ఎర్రని వస్త్రాన్ని అడ్డంగా కట్టాలని మరియు నీళ్లు పాడుతున్నప్పుడు వెళ్ళొద్దని పెద్ద బ్యానర్లను రెండు వైపులా ఏర్పాటు చేయాలని, మండలాధికారులు రాపిడ్ రెస్క్యూ టీం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, గ్రామాల్లోని పంచాయతీ సెక్రటరీలను ఎప్పటికప్పుడు అలర్ట్ చేసి వివరాలను అడిగి తెలుసుకోవాలని, వెదర్ ఫోర్ కాస్ట్ అప్డేట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మండల అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మండలాలోని అన్ని గ్రామాలలో చెత్త ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, కాలువలు శుభ్రపరచాలని, నీళ్లు నిలవకుండా చూడాలని, ఫాగింగ్ యంత్రాలను వాడాలని ఎంపీడీవోలకు కలెక్టర్ సూచించారు. జ్వరాలు డెంగ్యూ మలేరియా వంటి కేసులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని, మంచినీరు సరఫరా చేయాలని, పరిశుభ్రతపై ఎక్కడ ఎటువంటి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని మండలాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ పద్మజ, డిపిఓ పార్థసారథి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను మరియు పీ.ఎం. శ్రీ ఎం.ఆర్ సి పాఠశాలలను తనిఖీ చేసిన కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు భాను ప్రకాష్ రెడ్డి.



మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మరియు పీ.ఎం .శ్రీ ఎం.ఆర్సి. పాఠశాలను వీపనగండ్ల పాఠశాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను సబ్జెక్టు వారీగా పరిశీలించి ఏ సబ్జెక్టులో అయితే వెనకబడి ఉన్నారో ఆ సబ్జెక్టు పైన ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేయాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు తగు సూచనలను ఇచ్చారు. అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. అనంతరం పీ.ఎం. శ్రీ ఎం. ఆర్. సి. వీపనగండ్ల పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ సంబంధించి తెలుగు, ఆంగ్లం, గణితం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాయి లత ,ఉపాధ్యాయులు మమత, పారిజాత, జ్యోతి, రేవతి, రాధిక,సి.ఆర్పి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న, ఉచిత కంటి చికిత్స శిబిరం

రిటైర్డ్ ఆప్తాలమిక్ అధికారి శివా రెడ్డి



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 10ప్రజా జ్యోతి**జిల్లా ఆందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డు లో గల శోభ ఆప్టికల్ లో ఈ నెల 16న, గురువారం ఉదయం 9:00 గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి ఎనుగొండ మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహింస్థామని, రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

# పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది





:జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోషణ మాసం పై నిర్వహించిన కార్యక్రమంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంప్ మరియు పోషణ మాసం లో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ రకాల పోషణ్ స్టాళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి పోషణ మాసం కార్యక్రమం మన జిల్లాలో 17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగా శుక్ర వారం పోషణ మాసం లో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలికలకు వివిధ రకాల పౌష్టికాహార కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికీ నేటికి కొందరు పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని అన్నారు. ముఖ్యంగా తీవ్ర, అతి తీవ్ర పోషణ లోపం, బరువు తక్కువగా ఉండడం, వయసుకు తగిన బరువు లేకపోవడం వంటి కారణాలతో అనేకమంది చిన్నారులు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిని తొలగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. పిల్లల పోషణ, ఆరోగ్యం, పరిశుభ్రతలపై అందరూ దృష్టి సారించాలని. పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఆరోగ్యం, పౌష్టికాహారం రెండు చాలా ముఖ్యమైనవని నేషనల్ ఫ్యామిలీ సర్వే 2021 రిపోర్ట్ ప్రకారం బాలికల్లో మహిళల్లో రక్తహీనత పోషక విలువల స్థాయిలు తక్కువగా ఉన్నాయని అన్నారు. వయసుకు తగ్గ బరువు లేని వారు, వయసుకు మించి బరువు ఉన్నవారు, ఇంత వయసు ఉన్న ఎదుగుదల లేనివారు ఇలా చాలామంది చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఇది కేవలం పోషక ఆహారం తీసుకోకపోవడం వల్లే అని కలెక్టర్ తెలిపారు. పుట్టిన పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని అది వారికి ఎన్నో పోషకాలను అందిస్తుందని ఆమె తెలిపారు. బాలికలు మహిళలు కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు వంటివి ఎక్కువ పోషకాలను అందించే వాటిని మరియు మంచి నీటిని ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీలు పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్లో ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా ఇంటి వద్ద స్థలము ఉంటే అక్కడ కూడా ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని అన్నారు. అనంతరం పోషణ మాసం పై ప్రతిజ్ఞ చేశారు. బేటి బచావో- బేటి పడావో సెల్ఫీ పాయింట్ వద్ద జిల్లా కలెక్టర్ ఫోటో దిగారు. హెల్త్ క్యాంపు లో గర్భిణీ లు, కిశోర బాలికలకు వైద్య శాఖ డాక్టర్ లు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డి ఆర్ డి ఓ నరసింహులు, హార్టికల్చర్ డిడి వేణుగోపాల్, డిఎం అండ్ హెచ్ ఓ పద్మజ, డిపిఓ పార్థసారథి, మహిళ శిశు సంక్షేమ అధికారిని జరీనా బేగం, డీఈఓ ప్రవీణ్ కుమార్, ఏఎమ్ఓ దుంకుడు శ్రీనివాస్, డాక్టర్లు, గర్భిణీ లు, బాలింతలు, కిశోర బాలికలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, విద్యార్థినిలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలు సైబర్ నేరాలపై అవగాహన కల్గి ఉండాలి

-ఏ ఎస్సై విజయలక్ష్మి




**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** అమ్మాయిలు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్గి ఉండాలని ఏ ఎస్సై విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం బిజినపల్లి మండలం వడ్డేమాన్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షి - టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు లో విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలు, ఘోరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో వాటి నుండ జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా దాదాపు 150 మంది విద్యార్థి, విద్యార్థినిలతో మహిళలపై జరిగే అఘాయిత్యాలపై అవగాహన కల్పించారు. అమ్మాయిలు సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని,సైబర్ నేరాల పై అవగాహనా కలిగి ఉండాలని, తెలియని ప్రదేశాలకు ఒంటరిగా ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీ-సేఫ్ ఆప్ ను ఉపయోగించుకోవాలని,టీ-సేఫ్ అప్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయిల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తిస్తే ధైర్యంగా వెంటనే షీ-టీమ్ నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ 1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ-టీమ్ మొబైల్ నంబర్ 8712657676 కు ఫిర్యాదు చేయాలనీ, చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బరోసా లీగల్ అడ్వైజర్ గాయత్రి, షి టీమ్ మెంబర్ వెంకట్ నాయక్, హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా ఆస్తి ప్రాణం నష్టం జరగకుండా అప్రమత్తంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వర్షాల కారణంగా ఆస్తి, ప్రాణం నష్టం జరగకుండా అప్రమత్తంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను, తహసిల్దార్లు, మెడికల్ ఆఫీసర్ లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరం నుండి ఎబెక్స్ ద్వారా తహసీల్దారులు, ఎంపీడీవోలతో ఏర్పాటుచేసిన వెబెక్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకస్మాత్తుగా వర్షాలు కురుస్తున్నాయని, కాజ్వేలు, చెరువులు, కుంటలు, రోడ్లపై, లోతట్టు ప్రాంతాల్లో నీరు ప్రవహిస్తున్న చోట అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకోవాలని, అక్కడ వాచర్లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించుకుంటూ ప్రజలను అప్రమత్తం చేసే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. నీళ్లు ప్రవహిస్తున్న చోట ఎర్రని వస్త్రాన్ని అడ్డంగా కట్టాలని మరియు నీళ్లు పాడుతున్నప్పుడు వెళ్ళొద్దని పెద్ద బ్యానర్లను రెండు వైపులా ఏర్పాటు చేయాలని, మండలాధికారులు రాపిడ్ రెస్పాన్స్ టీం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, గ్రామాల్లోని పంచాయతీ సెక్రటరీలను ఎప్పటికప్పుడు అలర్ట్ చేసి వివరాలను అడిగి తెలుసుకోవాలని, వెదర్ ఫోర్ కాస్ట్ అప్డేట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మండల అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మండలాలోని అన్ని గ్రామాలలో చెత్త ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, కాలువలు శుభ్రపరచాలని, నీరు నిలవకుండా చూడాలని, ఫాగింగ్ యంత్రాలను వాడాలని ఎంపీడీవోలకు కలెక్టర్ సూచించారు. జ్వరాలు డెంగ్యూ మలేరియా వంటి కేసులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని, మంచినీరు సరఫరా చేయాలని, పరిశుభ్రతపై ఎక్కడ ఎటువంటి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని మండలాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ పద్మజ, డిపిఓ పార్థసారథి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



**మహబూబ్ నగర్ అక్టోబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలోని పది బి.సి.సంక్షేమ శాఖ ప్రీ మెట్రిక్ వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులకు 1179 మందికి ఉలెన్ బెడ్ షీట్స్ ను చలికాలం కొరకు జిల్లా కలెక్టర్ నిధుల నుండి మంజూరు చేసి పంపిణీ చేస్తున్నట్లు జిల్లా బి. సి . సంక్షేమ శాఖ అధికారిని ఇందిర తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో బి.సి.సంక్షేమ గృహ బాలికల వసతి గృహం లో బి. సి.సంక్షేమ శాఖ అధికారిని ఇందిర పంపిణీ చేశారు

# టెండర్ దక్కించుకున్న వ్యక్తిని బెదిరిస్తున్న చికెన్ సెంటర్ నిర్వాహకులు???

**మున్సిపల్ పాలకవర్గ ఆదేశాలను బేఖాతరు**

**15 లక్షల కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు**

**జడ్చర్ల , అక్టోబర్ 10, ప్రజా జ్యోతి** జడ్చర్ల పట్టణంలో మున్సిపాలిటీ ఆదేశాలను లెక్కచేయకుండా చికెన్ సెంటర్ వ్యాపారులు స్వేచ్ఛా ధోరణి ప్రదర్శించడం, చికెన్ వ్యర్థాల టెండర్ దక్కించుకున్న వ్యక్తిని పరోక్షంగా బెదిరిస్తున్నారన్న అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవల మున్సిపాలిటీ పరిధిలోని చికెన్ సెంటర్ల నుండి వచ్చే వ్యర్థాల సేకరణ, నిర్వాహణ కోసం అధికారికంగా టెండర్ నిర్వహించగా, ఆ టెండర్‌లో నలుగురు పాల్గొన్నారు. వేలంపాటలో అత్యధిక ధరను సూచించిన పరుశరాం అనే వ్యక్తి రూ. 20 లక్షల 60 వేల రూపాయలకు టెండర్‌ను పొందారు. మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం ఆమోదంతో ఈ కాంట్రాక్ట్ మంజూరైనప్పటికీ, ఆ నిర్ణయాన్ని పట్టించుకోకుండా చికెన్ వ్యాపారులు పరుశరాం వాహనాన్ని తిరస్కరించి వ్యర్థాలను ఇవ్వకుండా నిరాకరించారు. టెండర్ ప్రకారం మున్సిపాలిటీ అనుమతించిన వ్యక్తికే వ్యర్థాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, స్థానిక వ్యాపారులు మహబూబ్నగర్ పట్టణానికి చెందిన ఓ మైనార్టీ వ్యక్తికి వ్యర్థాలను అప్పగించడం అనుమానాలకు తావిచ్చింది. "మున్సిపాలిటీ అనుమతి లేకుండా మరొకరికి వ్యర్థాలను ఎందుకు ఇస్తున్నారు?" అని ప్రజల్లో ప్రశ్నలు వినిపిస్తున్నాయి. టెండర్ దక్కించుకున్న పరుశరాం వద్ద నుండి రూ. 15 లక్షల కమిషన్ ఇవ్వాలంటూ కొందరు వ్యాపారులు ఒత్తిడి తెస్తున్నారని, సహకరించకపోతే వ్యర్థాలను ఇవ్వబోమని హెచ్చరిస్తున్నారని సమాచారం. ప్రతి సాయంత్రం మున్సిపాలిటీ కాంట్రాక్ట్ ప్రకారం వ్యర్థాలను సేకరించాల్సి ఉండగా, కొందరు వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు సృష్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గురువారం సాయంత్రం ఈ వివాదం మున్సిపాలిటీ స్థాయి నుంచి పోలీస్ స్టేషన్ వరకు చేరింది. చికెన్ వ్యర్థాలను తీసుకువెళ్లేందుకు మహబూబ్నగర్ నుంచి వచ్చిన బొలెరో వాహనాన్ని



మున్సిపల్ సిబ్బంది అడ్డుకుని జడ్చర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే ఆ తర్వాత స్థానికంగా ప్రభావం కలిగిన ఓ నేత సోదరుడు రంగంలోకి దిగి పోలీసులతో మాట్లాడి వాహనాన్ని విడిపించి వెనక్కి పంపినట్లు సమాచారం. ఈ పరిణామం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. "మున్సిపాలిటీ ఆమోదంతో టెండర్ దక్కించుకున్న వ్యక్తి ఉన్నప్పటికీ, వ్యాపారులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పాలనా వ్యవస్థను ధిక్కరిస్తున్నారు. ఇది మున్సిపల్ పాలనకు కళంకం" అని ప్రజలు విమర్శించారు. టెండర్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై మున్సిపల్ అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు వివరాలు అందజేసి, తగిన దర్యాప్తు జరపాలని నివేదిక పంపినట్లు సమాచారం. ప్రజా పరిపాలనలో మున్సిపాలిటీ తీసుకున్న నిర్ణయాలను అమలు చేయకుండా వ్యాపారులు స్వేచ్ఛగా వ్యవహరించడం పాలనా వ్యవస్థను సవాలు చేసే చర్యగా భావిస్తున్నారు. "మున్సిపల్ కమిషనర్ ఆమోదించిన అధికారిక టెండర్ ఉన్నప్పుడు, ఇతరులను ప్రోత్సహించడం తప్పు" అని పలువురు స్థానికులు మండిపడుతూ, పాలనలో చట్టాన్ని పాటించే ధోరణిని బలోపేతం చేయాలని కోరుతున్నారు.

# అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించిన

**జిల్లా కలెక్టర్-విద్యార్థుల శిక్షణ, సదుపాయాలపై ఆరా**

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన అడ్వాన్స్డ టెక్నాలజీ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు వద్ద ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఆధునిక పరికరాలు,శిక్షణ ల్యాబొరేటరీలు, వర్క్‌షాప్ విభాగాలు, తరగతి గదులను పరిశీలించి వసతులపై ఆరాతీశారు. విద్యార్థులతో మాట్లాడి, వారు పొందుతున్న శిక్షణ విధానం, ల్యాబ్ సదుపాయాలు, తరగతుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కృషి చేసి నైపుణ్యాలను పెంపొందించుకుని మంచి అవకాశాలు సాధించాలని సూచించారు. ఐటీఐ ప్రిన్సిపల్ కలెక్టర్ కు కేంద్రంలోని కోర్సుల వివరాలను తెలియజేశారు. మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్‌డ్ సీఎన్సీ మెషినింగ్ టెక్నీషియన్,మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఏటీసీ వంటి ఆధునిక శిక్షణా కేంద్రాలు యువతలో నైపుణ్యాలు పెంపొందించడానికి, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించడానికి ఉపయుక్తంగా ఉంటాయని కలెక్టర్ అన్నారు. తరగతి గదుల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు,స్మార్ట్ బోర్డులు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్స్ ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం శిక్షణ అందిస్తుందని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని



జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, ఉపాధి అవకాశాలపై శ్రద్ధ చూపిస్తూ ఏటీసీ కేంద్రాలు ఈ దిశలో కీలక పాత్ర పోషిస్తున్నాయి అన్నారు. ప్రభుత్వం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ఏటీసీ కేంద్రాల్లో శిక్షణ అందిస్తోందని దీని ఫలితంగా శిక్షణను పూర్తి చేసిన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ గ్యారంటీ కల్పించబడుతోందని, అంతేకాకుండా, ఈ శిక్షణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోనే కాకుండా ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలలో ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగాలు పొందే అవకాశాలను పెంచుతున్నాయని స్వయం ఉపాధికి ఈ కోర్సులు దోహదపడతాయని, యువతీ యువకులు, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జీవితాలను ఉన్నతస్థాయికి చేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మణా స్వామి, అమ్రాబాద్ తాహసిల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రామాపురం గోపాలును అభినందించిన మాజీ మంత్రులు.



**కొల్లాపూర్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి.** హైదరాబాదు తెలంగాణ రాష్ట్ర సమితి భవనంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్. మాజీ మంత్రి హరీష్ రావును. మర్యాదక పూర్వకంగా కలిసిన గోపాల్. కొల్లాపూర్ మండలం రాంపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్. తెలంగాణ రాష్ట్ర సమితి భవనంలో కలిశారు. రామాపురం గోపాల్ అభినందించిన మాజీ మంత్రులు.

## ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ కి ఘనంగా సన్మానం.



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నందు గడిచిన మూడు నెలల్లో లోన్ రికవరీలు అదేవిధంగా కొత్త బంగారం లోన్ల మంజూరులో రికార్డు స్థాయిలో జరిగాయి. అందుకుగాను వీపనగండ్ల ఆర్యవైశ్య సంఘం వారు బ్యాంక్ మేనేజర్ రఘునందన్ గుప్తా ని మరియు స్టాఫ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులైనటువంటి గుబ్బాసింగయ్య శెట్టి కట్టా శేషు పని భీమ్శెట్టి కుమారస్వామి చిగుళ్లపల్లి రాఘవేంద్ర చిగుళ్లపల్లి రవి కుమార్ చిగుళ్లపల్లి వెంకటేశ్వర్లు, భీమిశెట్టి సాయిబాబా, దర్శి గంగాధర భీమ్ శెట్టి వెంకటేశ్వర్లు కొండా కృష్ణమూర్తి కట్టా సురేందర్ మరియు కొత్త ప్రవీణ్ సభ్యులందరూ పాల్గొన్నారు.